

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా








సంపుటి - 07 | సంచిక 116 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 27, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దేశ ప్రజలారా.. పసిగట్టండి !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:

భారతదేశ లౌకికవాదాన్ని విభాగించి మతాలకు రుద్దడం తీవ్రమైన నేరంలా పరిగణించాలని డాక్టర్ పరిగెల శివ అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగానికి విరుద్ధమైన నిర్ణయాలను ఉత్తర్వుల రూపంలో వెలువరించే ముందు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ఆర్టికల్25 ఆర్టికల్ 19 ని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదంటూ తీవ్రంగా విమర్శించారు. 1950 లోని భారత రాష్ట్రపతి ఉత్తర్వులకన్నా భారత రాజ్యాంగం ప్రధానమైనది కాదా అంటూ సుప్రీం కోర్ట్ న్యాయమూర్తికి గుర్తు చేశారు. మతం మారితే కులం మారుతుందని ఏ చట్టంలో ఉందో చట్టసభల్లో చట్టాలను రూపొందించే ప్రభుత్వాలకే తెలియడం లేదని అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులకు గుర్తు చేశారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 124 ప్రకారం ఏర్పాటు చేయబడిన సుప్రీంకోర్టు న్యాయస్థానం వాట కన్నా ఎంతో ముందు ఉన్నటువంటి ఆర్టికల్ 15 ఆర్టికల్25 ఆర్టికల్ 19 లలోని రాజ్యాంగ హక్కులను ఎలా కాల రాస్తారంటూ నిలదీశారు. దేశంలో కరుడుగట్టిన కష్ట కాలాలు ఏర్పడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతగాంచిన క్రైస్తవ దైవజనులు డాక్టర్ ప్రవీణ్ పగడాల హత్య చేయబడిన మాసంలోనే ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానం ఒక సాధారణ పాస్టర్ పై దాడి చేయబడిన విషయంలో ఆ రాష్ట్రంలోని హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పును సుప్రీం కోర్టు సమర్థించిందంటూ దేశవ్యాప్తంగా మీడియాలలో ప్రచారం చేస్తున్న సోషల్ మీడియాలో ప్రచారాలు చేయుచుండడం గమనిస్తుంటే భారతదేశాన్ని పరిపాలించే నాయకులు అసమర్థులని స్పష్టంగా తేలిపోతుందన్నారు. మతం అనే

- మిగతా 2లో..

## చరిత్ర హీనమైన తీర్పు..

- ఆంధ్రప్రదేశ్ రాజకీయమే దేశానికి పచ్చి మోసం లాంటిది
- అంతుచిక్కని నిర్ణయాలు అమలు అవుతున్నాయి
- మతం పేరున మానవత్వాన్ని చంపుతున్నారు
- మతాల పేరున ప్రజలను విడగొడుతున్నారు
- చరిత్ర హీనమైన నిర్ణయాన్ని వెల్లడించిన సుప్రీం ధర్మాసనం
- మతపరమైన కేసులు కోర్టులను ఎందుకు ఆశ్రయిస్తున్నాయి
- శాంతి భద్రతలకు విఘాథం కలిగిస్తూ దాడులు చేస్తున్నారు
- మొత్తం మీదుగా క్రైస్తవులు ముస్లింలు దేశంలో ఉండొద్దా
- దిక్కుమాలిన రాజకీయాలు చేస్తే ప్రజల జీవితాలు ఇలాగే తగిలేయబడతాయి
- న్యాయమూర్తులే ఇలా ప్రవర్తిస్తే రాజ్యాంగాన్ని రక్షించేది ఎవరు
- ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 భారత రాజ్యాంగంలో భాగాలు కావా
- ఉన్నత వర్గాలు షెడ్యూల్ కులాల్లో చేరిపొంది ఏ బాధలు ఉండవు
- ఆర్టికల్ 137 ప్రకారం తీర్పును సవరించుకునే హక్కు ఉంది

డాక్టర్ బరిగెల శివ




## హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేసిన వ్యాఖ్యలు విని షాకయ్యా: బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆగ్రహం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానందగౌడ్ శాసనసభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగనాథ్ ప్రజల కోసం పనిచేస్తున్నారా లేక రాజకీయం చేస్తున్నారా అని ప్రశ్నించారు. రంగనాథ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను వివేకానందగౌడ్ శాసనసభలో ప్రస్తావించారు. ఒక ఇంటర్వ్యూలో హైడ్రా పనితీరు గురించి మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు హైడ్రాకు రెఫరెండంగా పేర్కొన్నారు. దీనితో రంగనాథ్ రాజకీయ

- మిగతా 2లో..



## కంపెనీలేమో ఇక్కడ.. సీఎస్ఆర్ నిధులు అక్కడా?

కంపెనీల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి

7



## వందేళ్ల భక్తి..

భద్రాద్రి రాములోరి కల్యాణానికి సికింద్రాబాద్ కుటుంబం అపూర్వ సేవ

2

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ విచారం..

అధికారులకు కీలక ఆదేశాలు

2



## ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు. గురువారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం కింద బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు మూతపడుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సీఎం కొట్టిపారేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం రూ. 627 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను మిగిల్చిందని, ఆ భారాన్ని మోస్తూనే పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 927 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,480 కోట్లు కలిపి మొత్తం రూ. 2,408 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రస్తుతం చెల్లించాల్సిన రూ. 727 కోట్ల

- మిగతా 2లో..

## తెలంగాణలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత ప్రచారంపై స్టీఫెన్ రవీంద్ర క్లారిటీ



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో గత కొన్ని రోజులుగా పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న రద్దీ, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో రాబోయే 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు కంగారు పడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా వంట గ్యాస్ విషయంలో నిన్న ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 484 ట్రక్కుల సిలిండర్లను డెలివరీ చేయడం జరిగిందని తెలిపారు. పైప్డ్ (పైపు ద్వారా సరఫరా చేసే) నేచురల్ గ్యాస్ (గ్రీ+), వాహనాలకు వాడే సీఎన్జీ (జచీ+) సరఫరాలో కూడా ఎలాంటి అంతరాయం లేదని ఆయన స్పష్టత ఇచ్చారు. అవసరానికి మించి అడ్వాన్స్‌గా బుకింగ్స్ చేయడం వల్లే సిస్టమ్‌పై అనవసరమైన ఒత్తిడి పెరుగుతోందని, ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. ఇంధన నిల్వలను, సరఫరాను నిరంతరం పర్యవేక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

## ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

బకాయిల్లో అత్యధికం గత ప్రభుత్వానివేనని తెలిపారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులకు రోగులు వెళ్లడం లేదని, అక్కడ వైద్యుల కొరత ఉందని సీఎం అంగీకరించారు. ఈ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ఆరోగ్యశ్రీ రోగులను అక్కడికి రిఫర్ చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. వాటి పాలనా పర్యవేక్షణకు గ్రూప్-1 స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మారుస్తామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు. సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, ఇప్పటివరకు రూ. 2,046 కోట్లు విడుదల చేశామని చెప్పారు. కులగణన సమాచారం ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేసిన వ్యాఖ్యలు విని షాకయ్యా: బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

నాయకుడిలా మాట్లాడుతున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ఈరోజు వివేకానంద గౌడ్ అసెంబ్లీలో మాట్లాడుతూ, రంగనాథ్ మాట్లాడిన ఇంటర్వ్యూను చూసి షాకయ్యానని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను హైడ్రాకు రెఫరెండంగా ఒక అధికారి చెప్పడమేమిటని ప్రశ్నించారు. ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నారా లేక రాజకీయం చేస్తున్నారా అని నిలదీశారు. ఆయనకు రాజకీయం చేయాలనే ఆసక్తి అంతగా ఉంటే ఖద్దర్ దుస్తులు వేసుకుంటే సరిపోతుంది కదా అని ఎద్దేవా చేశారు. తమలాంటి రాజకీయ నాయకులు ఈరోజు ఉండి రేపు వెళ్లిపోతారని, కానీ అధికారులు సంవత్సరాల కొద్ది పనిచేస్తారని వివేకానందగౌడ్ తెలిపారు.

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ విచారం..

### అధికారులకు కీలక ఆదేశాలు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 12 మంది సజీవ దహనం కావడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన తీవ్ర విచారం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి గురైన బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు వెళ్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను తెలుసుకునేందుకు ఏపీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందేలా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎస్ రామకృష్ణారావు వెంటనే ఏపీ సీఎస్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇవాళ ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు ఒక క్వారీ సమీపంలో టిప్పర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే రెండు వాహనాల్లోనూ భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ దుర్ఘటనలో బస్సు, టిప్పర్ రెండూ పూర్తిగా దగ్ధమయ్యాయి. 12 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ నుంచి వింజమూరు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురై, ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# దేశ ప్రజలారా పసిగట్టండి

మొదటి పేజీ తరువాయి

భారతదేశ కేంద్రమంత్రులు ముఖ్య నేతల పిల్లల ధ్రువపత్రాలను రద్దు పరచుకోవాలని మొదటగా సూచించారు.2023లో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా జాతీయ ఎన్నికల కమిషనర్ నియామక ఎంపికలో సభ్యుడైన సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కమిటీలో కెళ్ళి తొలగించినప్పుడు సుప్రీం ధర్మాసనం ఎందుకు స్పందించలేదని సూటిగా అడిగారు.దేశంలో పేదవాడు ఆకలికి అలమటిస్తుంటే సుప్రీం ధర్మాసనం ప్రభుత్వాలను ఎందుకు మందలించడం లేదంటూ అడిగారు.దేశంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాల పట్ల ఆంధ్రప్రదేశ్ లాంటి ప్రభుత్వాన్ని సుప్రీం ధర్మాసనం ఎందుకు నిలదీస్తే లేదంటూ సూటిగా అడిగారు.దేశంలో రైతులపై కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను అమరపరిచినప్పుడు సుప్రీంకోర్టు దానిని ఎందుకు సమర్ధించిందని సుమారుగా 900 రోజులు ఢిల్లీలోని జంతర్మంతర్ ప్రాంతంలో పంజాబ్ ఇతర రాష్ట్రాలలోని రైతులు ధర్నాలు చేసినప్పుడు న్యాయస్థానం ఎందుకు స్పందించలేదంటూ సూటిగా అడిగారు. దేశంలో నిత్యవసరాల కొరత పెరిగిపోతుండగా ప్రభుత్వాలు పాలిస్తున్న విధివిధానాల వల్ల ప్రజలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను, దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల భారతదేశంలో దరిద్రం పెరిగిపోతుందని తీవ్రంగా హెచ్చరించారు.మతం ముసుగులో గోమాతను రక్షించాలంటూ దేశవ్యాప్తంగా నినాదాలు చేస్తున్న దేశభక్తులందరూ గో మాంసాన్ని ఎగుమతులు చేసే గోదాంలను వాటి కారకులైన రాజకీయ నాయకులను,పురోహితులను మాత్రం కనీసం కూడా పట్టించుకోలేకపోతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశ ప్రజలందరూ హిందూ ధర్మాన్ని పాటించాలంటూ మాట్లాడుతున్న మాటలకు సంఘీభావం తెలుపుతున్న దేశభక్తులందరూ హిందూ మందిరాలను కూల్చి వేస్తున్న నాయకులను రాజకీయ నేతలను ప్రజా ప్రతినిధులను ఆర్ఎస్ఎస్ వాదులను ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు.దేశంలో పెరిగిపోతున్న అప్పులను దగ్గరుండి చూస్తూ కూడా ఏం తెలియనట్లుగా నటిస్తున్న వాళ్లే దేశభక్తులుగా వెలుగొందుతున్నారని గట్టిగా మందలించారు.చివరకు ఎక్కడ సంధి దొరకక మతం మారితే కులం మారుతుందని చండాలమైన బుద్ధితో ఇలాంటి క్లిష్ట సమయాల్లో తప్పుడు సాంకేతాలను దేశంలో ప్రచారం చేస్తుండడం తీవ్ర నేరంగా పరిగణించాల్సి ఉందన్నారు.ఇప్పటికే దేశంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా ఆర్టికల్ 15 ఆర్టికల్25 ఆర్టికల్ 19 అమల్లో ఉంటుండగా భారతదేశం లౌకిక దేశంగా 50 సంవత్సరాల పూర్వమే పార్లమెంటు సభల్లో చట్టం చేయబడిందని నేటికీ అది అమల్లో ఉంటుండగా ఇలాంటి దిక్కుమాలిన ప్రచారాలు చేయడం కేవలం రాజకీయ దుర్భివృద్ధి కోసమే అంటూ హెచ్చరించారు.బౌద్ధ హిందూ సిక్కు మతాలు మినహాయిస్తే ఇతర మతాలు ప్రచారం చేయకూడదనేది సనాతన ధర్మిష్టులు అని చెప్పుకునే రాజకీయ పెద్ద మనుషులు ప్రచారాలు చేస్తుండగా భారత రాజ్యాంగంలో మతాల పేర్లతో చిచ్చులు పెట్టకూడదనే ప్రస్తావనే లేనప్పుడు సుప్రీమ్ న్యాయస్థానం దాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదు అంటూ గుర్తు చేశారు.భారతదేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రపంచ దేశాలు ఎక్కడ లేని గౌరవం ఉందని దానిని రాజకీయ స్వార్థాలకు చట్టాలతో సంబంధం లేకుండా భారత రాజ్యాంగంతో సంబంధం లేకుండా ఇష్టారాజ్యమైన నిర్ణయాలను ఉత్తర్వుల రూపంలో విడుదల చేయడం సుప్రీం ధర్మాసనానికి తగునా అంటూ గుర్తు చేశారు.భారత అత్యున్నత న్యాయస్థానం కొనసాగించబడుతున్నది భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా మాత్రమే అన్నది గుర్తించాల్సింది పోయి భారత రాజ్యాంగంలోని హక్కులను ప్రజల స్వేచ్ఛను హరించివేసే నిర్ణయాలు చేసుకోవచ్చుననే హక్కులు ప్రభుత్వాలకు ఎవరిచ్చారు అంటూ సూటిగా ప్రశ్నించారు.దేశంలో పెరిగిపోతున్న పేదరికం నిర్మూలించలేని ప్రభుత్వాలు వాటిని పట్టించుకోని ప్రభుత్వాలు సనాతన ధర్మం పేరిట కొందరుదాడులు చేస్తుండగా, మతాల ముసుగులో మరికొంతమంది దాడులు చేస్తామంటూ రాజకీయ నాయకులు సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తూ దేశంలో అల్ల కొల్లాలు సృష్టిస్తూ ప్రజల జీవన విధానంపై మతం అనే ముద్రను వేస్తూ మాయదారి రాజకీయాలకు పాల్పడుతూ,దేశంలో పెరిగిపోతున్న మత రాజకీయాల అవకాశవాదాన్ని నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మార్చుకొని దేశ పరిస్థితులను దివాలా తీయిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ కోటాను అనుభవిస్తున్న అగ్రవర్ణాలందరూ తక్షణమే షెడ్యూల్ కులాల్లోనికి మారిపోవాలని హేళన చేశారు.డబ్ల్యు పి నెంబర్ 428 కేసు అత్యున్నత న్యాయస్థానంలో పెండింగ్లో ఉండగా మతం మారితే కులం మారుతుందని అత్యున్నత న్యాయస్థానం పేరు చెప్పి షెడ్యూల్ కులాలను బెదిరించడం కేవలం విశ్వాసం లేని వాళ్ళు చేసే పనేనని గుర్తు చేశారు.సుమారుగా 13 రాష్ట్రాలు కలిపి మతపరమైన ఆర్డినెన్స్ చేసుకొని అన్లాఫుల్ కన్వర్జేషన్ ఆఫ్ రిలీజియన్ అను అంశాన్ని అమాన్మెంట్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా గత సంవత్సరం జనవరిలో హత్య చేయబడిన పాస్టర్ డాక్టర్ ప్రవీణ్ పగడాల అట్టి కేసును ఛాలెంజ్ చేస్తూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అందిపుచ్చుకొని ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ ఫ్రీడమ్ ఆఫ్ పీస్ అను అంశాలను రాజ్యాంగ ప్రకారం ఛాలెంజ్ చేసినప్పుడు దళిత క్రైస్తవులను హీనం చేసి మాట్లాడే సన్నాసులంతా అప్పుడు ఎందుకు మాట్లాడలేదు అంటూ తీవ్రంగా మందలించారు.ప్రజా హక్కులను కాపాడాల్సిన అత్యున్నత న్యాయస్థానం మతాలను ప్రేరేపించడం సిగ్గు కరంగా ఉందన్నారు.కేవలం ఒక పాస్టర్ కు జరిగిన కేసును దేశం మొత్తం లోని క్రైస్తవులపై దాడి చేయించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు కోర్టును కోర్టు వెలువరించిన తీర్పును అనుగుణంగా మలుచుకోబోతున్నారని గుర్తు చేశారు.ఇప్పటికే దేశంలో పెరిగిపోతున్న దాడులను మరింత పెంచడానికి ఇలాంటి తీర్పులు మతవిద్వేషకులకు దోహదపడగలమని చివరకు మనుషులను చంపిన కేసులు ఉండవని దుస్థితికి ఇలాంటి తీర్పులు మతోన్మాద శక్తులకు సహకారం అందించగలరని గుర్తు చేశారు.అలాంటి సందర్భంలోనే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆర్టికల్ 137 ప్రకారం భారత రాజ్యాంగానికి అనుగుణంగా సవరణ చేసుకునే హక్కు ఉందని తెలిలేని మేధావులంతా మర్చిపోవద్దన్నారు.భారత రాజ్యాంగం ఏర్పడ్డాక రెండు రోజుల తర్వాత సుప్రీంకోర్టు ఏర్పడిందని భారత అత్యున్నత న్యాయస్థానానికి భారత రాజ్యాంగంలోని హక్కులను కాలరాసే అధికారం లేదనేది స్పష్టంగా గమనించాలన్నారు.దేశంలో కులమతాలను పెంచి పోషించడం గమనిస్తుంటే కేవలం క్రైస్తవులను టార్గెట్ గా చేసుకొని ఇప్పటికే వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవులపై దాడులకు ప్రేరేపిస్తున్నాయని దీన్ని బట్టి చూస్తే అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిపోయింది అనేది స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు.తీర్పునిచ్చిన న్యాయమూర్తి భారత రాజ్యాంగాన్ని ఎందుకు చదవలేదు అంటూ ఆర్టికల్ 15 ఆర్టికల్25 ఆర్టికల్ 19ని ఎందుకు మర్చిపోయారు అంటూ మరొకసారి గుర్తు చేశారు.కేవలం సంవత్సరం రెండు సంవత్సరాల పదవి కాలంలో భారత రాజ్యాంగ మూలాలను మార్చేస్తామంటే ఎలా సాధ్యమవు తుందంటూ తీవ్రంగా మందలించారు. హిందూ మతం బౌద్ధమతం సిక్కు మతం భారత దేశంలో ఫలానా కులస్తులు మాత్రమే అనుభవించాలి అన్నప్పుడు సనాతన ధర్మిస్టులు హిందూ మతం ముసుగులో ఎస్సీలైన హిందువులను ఊచకోత కస్తుండగా సుప్రీం ధర్మాసనానికి ఎందుకు కనిపించడం లేదన్నారు.దీన్నిబట్టి చూస్తే ఎస్సీలు ఇటు హిందూ మతంలో చేరడానికి లేదు క్రైస్తవ మతంలో చేరడానికి లేదన్నప్పుడు భూమి మీద బ్రతకడానికి వీలు లేదా అంటూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని సూటిగా అడిగారు.మతాల ముసుగులో దాడులు చేసే హక్కులు రాజ్యాంగంలో ఎక్కడ ఉన్నాయో తీర్పునిచ్చిన న్యాయమూర్తి వాటి హక్కుల మూలాలను వివరించాలన్నారు.భారతదేశంలో కేవలం ఒకే మతంపై ఆధారపడి జీవించాలన్నప్పుడు భారతదేశం బయట దేశాలతో అన్ని రకాల ఒప్పందాలు ఎందుకు చేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.దేశాన్ని పాలించే చాతకాకే న్యాయస్థానాలను ఎన్నికల సంఘాలను అడ్డం పెట్టుకొని కేవలం షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలను ప్రాణాలు పోయేంతవరకు దాడులు చేయిస్తూ హత్యలు చేయిస్తూ మానభంగాలు చేయిస్తూ రేపులు చేయిస్తూ,ఇలాంటి నవీన యుగంలో అంటరానితనాన్ని అంటగట్టాలని భారతదేశ హక్కులను నాశనం చేస్తున్న బేవర్స్ రాజకీయ నాయకులను తన్ని తరిమికొట్టాలని తీవ్రంగా హెచ్చరించారు.భారత రాజ్యాంగం బ్రతికున్నంత కాలం దళిత క్రైస్తవులను ఎవ్వడు ఏం పీకలేదని ధైర్యంగా చెప్పారు.రాజకీయ ప్రోద్బలంతోనో ఇంకా ఏ ఇతరాత్ర లాలూచీలతోనో దళిత ప్రజలను దళిత క్రైస్తవులను అణిచివేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ఇకపై అత్యున్నత న్యాయస్థానంలో జరిగే ప్రతి కేసు ప్రజావాజ్యం కోసం సమయం ఇవ్వాలని కోరారు.ఆర్టికల్ 15 ఆధారంగా మతం కులం లింగం వివక్షత నిషేధం అని స్పష్టంగా తెలుపుతున్నప్పటికిని సుప్రీంకోర్టు ఒంటెద్దుపోగడతో కూడిన తీర్పును వెలువరించడంలో ఎవరిని మెప్పించడం కోసం అంటూ సూటిగా అడిగారు.సుప్రీంకోర్టులో నడిచిన కేసు వాదోపవాదనలలో ప్రభుత్వ న్యాయవాది,ప్రభుత్వ గవర్నమెంటు ప్లీడర్లు ప్రైవేట్ వ్యక్తుల వాదనలకు సహకరించడం వలన ఇలాంటి తీర్పు వెలువడదని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు ఉంది అని స్పష్టంగా తెలుపుతుండగా ఎస్సీల నుండి క్రైస్తవ మతంలోనికి మారిన వాళ్లకు మాత్రమే ఆంక్షలు విధిస్తూ మిగతా ఎస్టి బిసి ఓసి మైనార్టీ ఫార్వర్డ్ కమ్యూనిటీస్కు ఈ చట్టంకు ఎందుకు వర్తించదు అంటూ సూటిగా నిలదీశారు.1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు హిందూ సిక్కు బౌద్ధులకు మాత్రమే ఎస్సీ హోదా పరిమితం అన్నప్పుడు రాష్ట్రపతి ఉత్తర్వులకన్న ముందు ఏర్పడిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 లను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు అంటూ గుర్తు చేశారు.అసలు దేశంలో మతం అనేది కారణమే కాదని మనిషి జీవన విధానం వాళ్లకు అనుగుణంగా భావ స్వేచ్ఛ ప్రకటనలను వాక్చాతుర్యాన్ని ప్రకటించుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులాగా భావించాల్సి ఉంటుందన్నారు.న్యాయస్థానాలు ఉన్నది పేదోని పొట్ట కొట్టడానికా పేదోని జీవనంపై పెత్తనం చేలాయించడానికా దీని కోసమో తీర్పు విలువరించిన న్యాయమూర్తికి తెలియాలన్నారు.రాష్ట్రపతి పాలన అనేది భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పడిందని భారత రాజ్యాంగం అనేది 1936 లోనే మొదలై 1949లో పూర్తి చేయబడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇలాంటి తీర్పుల వల్ల న్యాయవ్యవస్థలపై దేశ విదేశాల్లో పూర్తిగా నమ్మకం పోతుందని ప్రస్తుతం భారతదేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రజల పరిస్థితి ఎంత అద్వానమైన స్థితికి దిగజారిపోయిందో దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతలు పెట్టే రోజులు దగ్గరపడ్డాయని గుర్తు చేశారు.ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 296 కోట్ల జనాభా ఉంటుండగా అందులో 280 కోట్లకు పైనున్న జనాభా క్రైస్తవులేనన్న సంగతిని ఎవడు మర్చిపోవద్దన్నారు.దేశం దాటితే దిక్కుమాలిన దరిద్రపు జీవితం కన్నా అధ్వానమైన జీవితాన్ని అనుభవించే నాయకులందరూ దేశంలో అడ్డమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు.సగం తెలిసి సగం తెలియకుండా మీడియా ముసుగు రంగాన్ని అడ్డం పెట్టుకొని దేశ ప్రజలను దేశ వ్యవస్థలను భారత రాజ్యాంగాల హక్కులను తప్పులు గాను, దుష్ప్రచారాలుగాను చేయొద్దని వేడుకున్నారు.

## వందేళ్ల భక్తి.. భద్రాద్రి రాములోరి కల్యాణానికి సికింద్రాబాద్ కుటుంబం అపూర్వ సేవ

భద్రాద్రి, జై భీమ్ న్యూస్

భద్రాద్రి దివ్యక్షేత్రం సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జగదభిరాముడి పెళ్లి వేడుకకు కీలకమైన పట్టువస్త్రాలు సిద్ధమయ్యాయి. ఈ వస్త్రాల తయారీ వెనుక వందేళ్ల భక్తి, మూడు తరాల సేవ, ఓ అరుదైన సంప్రదాయం దాగి ఉంది. సికింద్రాబాద్‌కు చెందిన ఓ చేనేత కుటుంబం భద్రాచలం ఆలయ ప్రాంగణంలోనే ప్రత్యేకంగా మగ్గాన్ని ఏర్పాటు చేసి స్వామి, అమ్మవార్ల కోసం వస్త్రాలను రూపొందించింది. వివరాల్లోకి వెళితే... సికింద్రాబాద్‌కు చెందిన చేనేత కళాకారుడు ఎస్.ఎస్. జయరాజు కుటుంబం గత వంద సంవత్సరాలుగా, మూడు తరాలుగా భద్రాద్రి రామయ్యకు పట్టువస్త్రాలను సమర్పిస్తోంది. గత ఐదేళ్లుగా ప్రభుత్వ అధికారిక అనుమతితో ఈ సేవను కొనసాగిస్తున్నారు. ఈ సంప్రదాయంలో భాగంగా శ్రీరామనవమికి కొన్ని వారాల ముందు భద్రాచలం చేరుకొని, ఆలయ ప్రాంగణంలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మగ్గంపై వస్త్రాలను నేస్తారు. ఈ ఏడాది కూడా గత రెండు వారాలుగా జయరాజు ఆధ్వర్యంలో నిపుణులైన కార్మికులు పోచంపల్లి శైలిలో అద్భుతమైన పట్టువస్త్రాలను సిద్ధం చేశారు. ఈసారి సుమారు రూ.2 లక్షల వ్యయంతో వస్త్రాలను రూపొందించారు. సీతమ్మ తల్లి కోసం రెండు పట్టు చీరలు, శ్రీరాముడు, లక్ష్మణుడు, హనుమంతుడి కోసం ఆరు జతల పంచెలు, అంగవస్త్రాలను తయారుచేశారు. ముఖ్యంగా 4800 దారాలతో నేసిన ఏడు రంగుల పట్టుచీర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆరున్నర మీటర్ల పొడవున్న ఈ చీర అంచుపై హంసలు, ఏనుగులు, జింకలు, కొబ్బరిచెట్ల బొమ్మలను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిన్నటితో నేత పనులు పూర్తి కాగా, ఈరోజు (గురువారం) వాటిని ఆలయ అధికారులకు అధికారికంగా అందజేయనున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ... "మా తాతల కాలం నుంచి ఇది ఒక సంప్రదాయంగా వస్తోంది. నేను ఉన్నంతవరకు, నా తర్వాతి తరం కూడా ఈ సేవను కొనసాగించాలని కోరుకుంటున్నాను" అని తన భక్తిని చాటుకున్నారు. శ్రీరామనవమి నాడు జరిగే కమనీయ కల్యాణ వేడుకలో స్వామి, అమ్మవార్లు ఈ నూతన వస్త్రాలనే ధరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి





### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అవగాహన ప్రచార రథాన్ని ప్రారభించిన కలెక్టర్

**వరంగల్ జిల్లా/గీసుగొండ: 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. గీసుకొండ మండలం దసరు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దసరు తండా, మంగళ తండా గ్రామాలలో ప్రజా పాలన--ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన కలిగే నష్టాలు, పాడి పశువుల ప్రాధాన్యత మరియు వాటి ద్వారా మానవాళికి కలిగే లాభాలను వివరించారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు నివారణపై సంక్షిప్తంగా వివరించి, ముందస్తు టీకాలే ఉత్తమ రక్షణ అని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పించనుంది. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు, లేగదూడలు మరియు పెద్ద పశువులకు పురుగుమందులు అందించారు. అదేవిధంగా రైతులకు 75 శాతం సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, రైతులకు ఆర్థిక నష్టం కలిగించే ముఖ్యమైన వ్యాధి. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించి, ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని. మార్చి, ఏప్రిల్, ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి అధికంగా ప్రబలుతుంది. వ్యాధి నివారణ కోసం పశువులకు ముందుగానే టీకాలు వేయించడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నిర్వహిస్తున్నారు. 2030 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత ప్రాంతంగా ప్రకటించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో మొత్తం 115 పశువులకు టీకాలు అందించామని స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశు వైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్, డాక్టర్ రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ సేవలు





### ప్రజలు వినియోగించుకోవాలి: డీఎంహెచ్ఓ డా. అప్పయ్య

**హన్మకొండ, మార్చి 26, 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ఆరు విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు సేవలు అందిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ) డా. ఏ. అప్పయ్య సూచించారు. గురువారం రోజున పెద్దమ్మగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, ఎముకల వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు వంటి విభాగాలకు చెందిన వైద్యులు సేవలందించడం వల్ల ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేసినట్లయితే తగిన ఫాలోఅప్ సేవలు కూడా అందించాలన్నారు. ఈ శిబిరంలో స్థానిక వైద్యాధికారి డా. శ్రీదేవి, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, స్థానిక నాయకులు హెచ్. రాజు పాల్గొన్నారు. ఎంజీఎం, సీకేఎం, జీఎంహెచ్ ఆసుపత్రులకు చెందిన డాక్టర్లు జ్యోతి, విజేత, క్రాంతి, సుధీర్ కుమార్, జటాధర్, ఆఫ్రిన్ వైద్య సేవలు అందించారు. అలాగే వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 144 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఇద్దరికీ పాప్ స్మియర్ పరీక్షలు, ముగ్గురికి సికిల్ సెల్ పరీక్షలు, 18 మందికి ల్యాబ్ పరీక్షలు చేశారు. 16 మందిని ఎంజీఎం మరియు జిఎంహెచ్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అమిత, ప్రసాద్, ఏఎన్ఎంలు, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడిఎస్యు రాష్ట్ర వ్యాప్త మార్చ్ 26 డిగ్రీ పీజీ ప్రొఫెషనల్ కోర్స్‌ల బంద్ విజయవంతం






### ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పిడిఎస్యు రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపు విజయవంతంగా జరిగింది

**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో మొదలైన బంద్ బైక్ ర్యాలీ వాగ్దేవి, కే డి సి, పింగిలి, డిగ్రీ బిజీ కాలేజీలను బందు చేస్తూ ఆర్ట్ సెండ్ సైన్స్ కాలేజీకి ర్యాలీ చేరుకొని ఆర్ట్స్ కాలేజ్ ఎదురు హైదరాబాద్ హైవే రోడ్డుపై పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు మర్రి మహేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పదివేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రతి సంవత్సరం నుండి చేయి చూపుతూ విద్యా దృహానికి పాల్పడుతుందని రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20% అయినా విద్యారంగానికి కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో సమస్యల వలయంతో పేరుకుపోయినటువంటి పాఠశాలను,కాలేజీలను, యూనివర్సిటీలను సమస్యలను పరిష్కరించాలని ప్రతి పేద విద్యార్థి చదువుకునే విధంగా విద్యా విధానాలను తీసుకురావాలని మూతపడుతున్నటువంటి గ్రామస్థాయి స్కూలను మండల స్థాయి స్కూలను వెంటనే ఓపెన్ చేయాలని గవర్నమెంట్ పాఠశాలలకు విద్యార్థులు వెళ్లే విధంగా నూతన విధానాలను తీసుకురావాలని ఎల్లండి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈరోజు డిగ్రీ పీజీ బీటెక్ ప్రొఫెషనల్ కోర్సులు కు పిడిఎస్యు రాష్ట్ర వ్యాప్త బందు పిలుపు ఇచ్చిందని ఈ బందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో విజయవంతంగా జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి విద్య తమ హక్కుగా భావించి విద్యారంగనికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం కేటాయించే విధంగా మరియు విద్యారంగా సమస్యలపై స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై గొంతు విప్పి ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి ఎడవెల్లి అనిల్ సభ్యులు ఎండీ ఫ్రాహాన్,మోహన్, సుభాష్ చంద్రబోస్, సంపత్ యూనివర్సిటీ నాయకులు రాజేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులకు పట్టుపరిశ్రమ

### ఉద్యానవన రంగాల్లో ప్రోత్సాహక పథకం



**వరంగల్, మార్చి 26 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార అభివృద్ధి సంస్థ (బీసీ కార్పొరేషన్), వరంగల్ ఆధ్వర్యంలో పట్టుపరిశ్రమ (సెరికల్చర్), ఉద్యానవన (హార్టికల్చర్) రంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని అర్హులైన బీసీ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం కింద మల్బరీ సాగు ద్వారా పట్టుపురుగుల పెంపకం, పట్టు పరిష్కరణ యూనిట్లు, కోకూన్ స్పిన్నింగ్ యూనిట్ల స్థాపన, ఉద్యానవన యంత్రాల వినియోగానికి ప్రోత్సాహం కల్పించనున్నారు. వ్యవసాయ ఆధారిత ఉపాధి అవకాశాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల బీసీ అభ్యర్థులు, భూమి లేదా వ్యవసాయ అనుభవం కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. యూనిట్ ఖర్చు రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షల వరకు ఉండగా, అందులో 50శాతం నుండి 60శాతం వరకు సబ్సిడీ అందించనున్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా https://tgobmm-snew.cgg.gov.in వెబ్‌సైట్‌లో మార్చి 26 నుండి ఏప్రిల్ 2 వరకు స్వీకరించబడతాయి. అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో తదితర పత్రాలు సమర్పించాలి. అదనంగా ఈ పథకం కింద ఈ-ఆటో, టూ వీలర్ వంటి స్వయం ఉపాధి యూనిట్లకు కూడా ఆర్థిక సాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**హన్మకొండ, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో ఫోటో అండ్ వీడియో జర్నలిస్ట్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందనలు తెలిపారు. సభ్యులు మాట్లాడుతూ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె నియామకం మహిళలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల హక్కుల పరిరక్షణ, సాధికారత, సామాజిక న్యాయం సాధనలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సమస్యల పరిష్కారం, యువతిలో చైతన్యం కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో జర్నలిస్ట్ సొసైటీ గౌరవ అధ్యక్షులు గోపరాపు శ్యామ్ కుమార్, అధ్యక్షులు సంపేట సుధాకర్, కార్యదర్శి బొల్లా అమర్, కార్యవర్గ సభ్యులు బొడిగె శ్రీను, తోట తిరుమల్, చేతి శ్రీనివాస్, నామాని రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# కేయూ సైన్స్ ఫ్యాకల్టీలో పీహెచ్‌డీ ప్రవేశాలు ప్రారంభం



**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ యూనివర్సిటీ సైన్స్ ఫ్యాకల్టీలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్‌డీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు. నోటిఫికేషన్ ప్రకారం, జియాలజీ విభాగంలో 13 సీట్లు, మ్యాథమెటిక్స్‌లో 9, మైక్రోబయాలజీలో 6, ఫిజిక్స్‌లో 6, కంప్యూటర్ సైన్స్‌లో 5 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అలాగే బయోటెక్నాలజీ 4, బోటనీ 4, కెమిస్ట్రీ 4, బయోకెమిస్ట్రీ 3, జియోగ్రఫీ 1 సీటుతో కలిపి మొత్తం 10 విభాగాల్లో ప్రవేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ. కాకతీయ.ఏసి.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి సమాచారం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పరిశోధన రంగంలో ముందుకు సాగాలనుకునే విద్యార్థులకు ఈ పీహెచ్‌డీ ప్రవేశాలు మంచి అవకాశమని విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# గుండ్లసింగారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

కార్యక్రమాలు నిర్వహణ గుండ్లసింగారం






**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్-I & II ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గుండ్లసింగారం గ్రామంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ గారి మార్గదర్శకత్వంలో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. డి. శైలజ, డా. ఎం. సౌజన్య గారి పర్యవేక్షణలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ, వృక్షారోపణ వంటి అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా గ్రామ ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచారు.దఅదనంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యంపై సర్వే నిర్వహించి, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ బృందం చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమాలు గ్రామంలో మంచి ప్రభావాన్ని చూపి ప్రజల్లో చైతన్యం కలిగించాయి. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామ ప్రజల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

# వరంగల్‌లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా

రక్తదాన శిబిరంతో సేవా కార్యక్రమం - అభిమానులు, నాయకుల ఉత్సాహం





**వరంగల్, 26మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ నగరంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అభిమానులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, మానవతా విలువలను ప్రతిబింబించారు. చిరంజీవి రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యడ ప్రభాకర్ అలియాస్ కరాటే ప్రభాకర్ నేతృత్వంలో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంత కీలకమో వివరించారు. రక్తదానం అనేది నిజమైన ప్రాణదానమని, ఒక యూనిట్ రక్తం అనేక ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా లక్షలాది మంది రోగులకు రక్తం అందించి, ఎన్నో ప్రాణాలను రక్షించడం గొప్ప సేవగా నిలిచిందని ఆయన కొనియాడారు. అభిమానులు కూడా ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి శిబిరాన్ని ఏర్పాటు చేసిన కరాటే ప్రభాకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో పాటు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే మహానటుడిగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు అందుకుని తెలుగు సినీ రంగానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ దేవుని ప్రార్థించారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి (కొణిదల శివశంకర వరప్రసాద్) కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానంలో పాల్గొన్నారు. యువత పెద్ద ఎత్తున స్పందించి, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. మొత్తం మీద రామ్ చరణ్ జన్మదిన వేడుకలు వరంగల్ నగరంలో ఉత్సాహభరితంగా సాగడమే కాకుండా, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడేలా నిర్వహించబడటం ప్రత్యేకంగా నిలిచింది.

# మహిళల గౌరవాన్ని కాపాడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది

ప్రముఖ గైనకాలజిస్ట్ డా.పి. స్వర్ణలత







**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ డిగ్రీ పీజీ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హన్మకొండలో " డిగ్నిటీ అండ్ డ్రైవ్, ఫ్యూయలింగ్ ఉమెన్స్ సేఫ్టీ అండ్ గ్రోత్ ఇన్ ఇండియా "అనే అంశంపై రూసా పి ఎం ఉష (ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్) హైదరాబాద్ వారి సహకారంతో, కళాశాల ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ మరియు మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హనుమకొండ గార్డియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా. పి స్వర్ణలత మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని కాపాడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థి అయినందుకు ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాల పూర్వ డీన్,ప్రొఫెసర్ విజయ్ చందర్ మాట్లాడుతూ మహిళలను గౌరవించాలని,వారి హక్కులను కాపాడాలని, మహిళలు ప్రతిభా పాటవాలకు, మేధాశక్తికి భాండాగారాలు అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాల ఏర్పడి అరవై వసంతాల వజ్రోత్సవ శుభ సందర్భంగా ఈ సదస్సును నిర్వహించడం ఆనందింపదగినదనీ మహిళల హక్కులు స్వాభిమానాన్ని కాపాడటం కోసం ఈ సదస్సు ప్రత్యేకంగా అనేక అంశాలను తెలియజేయడం జరిగిందని అన్నారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎం. ప్రశాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.పి.అరుణ జాతీయ సదస్సు ప్రాధాన్యతను వివరిస్తూ,సదస్సు రిపోర్ట్ అందించారు.మహిళా హక్కులు, స్వాభిమానాన్ని కాపాడటం మొదలయిన అనేక అంశాలను ఈ సదస్సు ప్రత్యేకంగా తెలియజేసిందని అన్నారు. తదనంతరం అతిథులను శాలువా, పుష్ప గుచ్ఛం,జ్ఞాపిక లతో ఘనంగా సన్మానిం చారు.వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సెషన్‌లో తమ పరిశోధన పత్రాలను సమర్పించగా వారందరికీ నిర్వాహకులు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ డా సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు డా.మమత,డా. సునీత, రాజేశ్వరి,డా. లక్ష్మీకాంతం, రత్నమాల,డా.పద్మ,డా.రేణుక,జ్యోతి,బోధన బోధనేతర సిబ్బంది ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోపణలు రుజువు... మిల్స్ కాలనీ ఎస్ఐ ఎం. సురేష్ సస్పెన్షన్

మరో ఎస్ఐపై ఆరోపణలు... విచారణ కొనసాగుతోంది

**వరంగల్, 26 మార్చి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో సంచలనం రేపిన పరిణామంలో, ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం. సురేష్‌ను సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై వచ్చిన పలు ఆరోపణలు అధికారుల అంతర్గత విచారణలో రుజువు కావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ సమాచారం మేరకు, ఎస్ఐ సురేష్‌పై ఇటీవల స్థానికులు మరియు బాధితుల నుంచి పలు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల్లో విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలు ఉన్నట్లు తెలిసింది. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి అంతర్గత విచారణ చేపట్టారు. విచారణలో ఆరోపణలకు బలం చేకూరే విధంగా ఆధారాలు లభించడంతో, శాఖ ప్రతిష్టను దృష్టిలో ఉంచుకుని వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనతో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర చర్చ నెలకొంది. ప్రజలలో కూడా పోలీస్ వ్యవస్థపై విశ్వాసం దెబ్బతినకుండా ఉండేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. ఇదిలా ఉండగా, ఇదే పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మరో ఎస్ఐపై కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సివిల్ వ్యవహారాల్లో అనవసర జోక్యం చేసుకుంటూ, వ్యక్తిగత ఫోన్ నంబర్ల ద్వారా పౌరులను సంప్రదించి ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై ఇంకా అధికారికంగా కేసు నమోదు కాలేదని తెలిసినా, ఉన్నతాధికారులు దీనిపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. అవసరమైతే ఈ అంశంపై కూడా విచారణ చేపట్టే అవకాశముంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కఠినంగా స్పందిస్తూ, "చట్టం ముందు అందరూ సమానమే. పోలీస్ శాఖలో పనిచేసే వారు మరింత బాధ్యతతో వ్యవహరించాలి. విధుల్లో నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము అని హెచ్చరించారు. మిల్స్ కాలనీ ఘటన పోలీస్ వర్గాల్లో కలకలం రేపగా, శాఖలో క్రమశిక్షణను మరింత బలోపేతం చేసేందుకు ఉన్నతాధికారులు కఠిన చర్యలు కొనసాగించనున్నట్లు సంకేతాలు ఇస్తున్నాయి. ఆరోపణలు రుజువు కావడంతో ఎస్ఐ ఎం. సురేష్ సస్పెండ్ కావడం, అదే స్టేషన్‌లో మరో అధికారిపై ఆరోపణలు రావడం వరంగల్ పోలీస్ వ్యవస్థలో సంచలనం సృష్టించింది. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు.



# సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్





బాధితుల్లో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలి : సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జిల్లా/సంగెం, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ వ్యవస్థ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సంగెం పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణను పరిశీలించిన సీపీ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మామిడి మొక్కను నాటారు. తదుపరి స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన కమిషనర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల పరిస్థితి, ప్రజల జీవన విధానం, స్థానికంగా నమోదవుతున్న నేరాల ధోరణి, శాంతిభద్రతల పరిస్థితిపై ఇన్స్‌పెక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలు, వారి పర్యవేక్షణపై తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అలాగే బీట్ వ్యవస్థ అమలు, రాత్రి పూట పెట్రోలింగ్, సిబ్బంది పనితీరు, ప్రజలతో పోలీసుల అనుసంధానం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల పరిష్కారం, నిందితుల అరెస్టు ప్రక్రియ, చట్టపరమైన చర్యల అమలు వంటి అంశాలపై రికార్డులను పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, ఆలస్యం లేకుండా విచారణ చేపట్టాలని సూచించారు. విధి నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, నిబద్ధత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం ద్వారా వారి విశ్వాసాన్ని పొందాలని, సమస్యలను పరిష్కరించడంలో చురుకుదనం చూపాలని పోలీసులకు సూచించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని, అందుకు తగిన చర్యలు నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సీఐ రాజగోపాల్, సంగెం ఎస్ఎస్ఐ వంశీకృష్ణతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సుస్మిత పటేల్ చిట్టిక్క జన్మదిన వేడుకలు

**మహిళలకు చీరల పంపిణీ**

**వరంగల్, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని 37వ డివిజన్ పడమర కోట జంక్షన్ వద్ద డైనమిక్ లీడర్ సుస్మిత పటేల్ చిట్టిక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని యువ నాయకుడు నలిగంటి అభిషేక్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను సందడిగా మార్చారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందగా, వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 37, 38 డివిజన్ల కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ పాల్గొని సుస్మిత పటేల్ చిట్టిక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బెడద వీరన్న హాజరై ఆమె సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇంకా 37, 38 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని దూడయ్య యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పోశాల సారంగపాణి, భైరబోయిన రవి, రాజన్ బాబు, బంగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డివిజన్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతును వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సుస్మిత పటేల్ చిట్టిక్క ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. జన్మదినాన్ని సామాజిక సేవతో జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. మొత్తం మీద ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగి, ప్రజలలో సేవా భావాన్ని పెంపొందించిన సందర్భంగా నిలిచింది.



# వరంగల్‌లో టాస్క్‌ఫోర్స్ దాడులు

**పేలుడు పదార్థాలు, గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగం బట్టబయలు**

**వరంగల్, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ నగరంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపట్టిన ఆకస్మిక దాడుల్లో రెండు ప్రధాన అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. బీరన్నకుంట, ఇంతేజార్‌గంజ్ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆపరేషన్లలో పేలుడు పదార్థాల అక్రమ నిల్వ, గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగం బయటపడటంతో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, బీరన్నకుంట ప్రాంతంలో ఒక మహిళ తన ఇంట్లోనే అక్రమంగా పేలుడు సామగ్రిని నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంపై వెంటనే స్పందించిన పోలీసులు ఆ ఇంటిపై దాడి నిర్వహించగా, అక్కడ భారీగా పేలుడు పదార్థాలు లభించాయి. సుమారు రూ.21,450 విలువైన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, అమ్మోనియం నైట్రేట్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కోసం అజాం జాహి మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. అదేవిధంగా, ఇంతేజార్‌గంజ్ పరిధిలోని లక్ష్మీ టాకీస్ సమీపంలో ఉన్న ఒక టిఫిన్ సెంటర్‌పై కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ తనిఖీల్లో గృహ అవసరాల కోసం కేటాయించిన ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తించారు. టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు ఏగ రాజును అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 5 డొమెస్టిక్ మరియు 4 కమర్షియల్ సిలిండర్లు కలిపి మొత్తం 9 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసు నమోదు చేశారు. ఈ రెండు ఘటనలు వరంగల్ నగరంలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకుంటున్నారనే విషయం స్పష్టంచేస్తున్నాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పేలుడు పదార్థాల అక్రమ నిల్వ, విక్రయం వంటి ప్రమాదకర చర్యలపై ప్రత్యేక నిఘా పెట్టామని అధికారులు తెలిపారు. అలాగే గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగం కూడా తీవ్రమైన నేరమని, దీనివల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరుతూ, నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం టాస్క్‌ఫోర్స్ దాడులు మరింత కఠినంగా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# కాకతీయ యూనివర్సిటీ వద్ద పీడీఎస్‌యూ నిరసన

**ఎస్సి, ఎస్టి హోదాపై సుప్రీంకోర్టు తీర్పు పునఃపరిశీలించాలి**




**వరంగల్, 26 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

క్రిస్టియన్ మతంలోకి మారిన వారికి ఎస్సి, ఎస్టి కుల హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్లేకార్డులు పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి. నరసింహరావు మాట్లాడుతూ, మతం మారిన ఎస్సీ, ఎస్టీలకు కుల హోదా వర్తించదనే తీర్పు వ్యక్తి స్వేచ్ఛకు, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు విరుద్ధమని విమర్శించారు. భారతీయ సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్ష, అణచివేత నేపథ్యంలో ఈ తీర్పు అణగారిన వర్గాలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేల సంవత్సరాలుగా ఉత్పత్తి, శ్రమ కులాలు అంటరానివారిగా మిగిలిపోయి, విద్యా, ఆర్థిక అవకాశాల నుంచి దూరంగా ఉంచబడ్డాయని గుర్తుచేశారు. ఈ చారిత్రక అన్యాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. దళిత వర్గాలు ఇప్పటికీ రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడి ఉన్నాయని తెలిపారు. అణచివేత నుంచి విముక్తి కోసం కొంతమంది క్రిస్టియన్, ఇస్లాం మతాలలోకి మారినా, కుల వివక్ష మాత్రం కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించిందని, తాజా తీర్పు వాటి ఉద్దేశ్యాన్ని దెబ్బతీసేలా ఉందని అభిప్రాయపడ్డారు. ఇది మత స్వాతంత్ర్యాన్ని కూడా హరిస్తోందని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ఉందని విమర్శించారు. భారతీయ సామాజిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని సుప్రీంకోర్టు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ వరంగల్–హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి అజయ్, కేయూ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షురాలు పి. అనూష, సహాయ కార్యదర్శి గణేష్, అశోక్ నాయక్, హర్షిత, అరుణ్, దామోదర్, శ్రీజ, లోకేష్, మల్లేష్, సాధన తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ స్పీకర్ ట్రైబ్యునల్‌కు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో స్పీకర్ ట్రైబ్యునల్‌తో పాటు అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలపై సభాపతి ట్రైబ్యునల్ చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వారు బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి మారారని కోర్టుకు తెలిపారు. అయినప్పటికీ స్పీకర్ చర్యలు తీసుకోలేదని అన్నారు. స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే పార్టీ మారిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# చిన్నారుల విద్యా ప్రయాణానికి శ్రీకారం

**ఘనంగా సెయింట్ మేరీస్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు**



**హసన్‌పర్తి, మార్చి 26, 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కిండర్ గార్డెన్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి విద్యార్థులకు పట్టాలు అందజేసి, వారి భవిష్యత్తు విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను కిండర్ గార్డెన్ ఉపాధ్యాయులు కీర్తన, విజితలు ప్రత్యేకంగా అలంకరించి వేడుకలకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పట్టాలు పొందిన విద్యార్థులు రాబోయే విద్యా సంవత్సరంలో ప్రాథమిక విద్యలో అడుగుపెట్టనున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకుని అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎలుక రాజు సదానందం, ఉపాధ్యాయులు విజయ రాణి, అంజద్, రవి నాయర్, సింధు, లత, లలిత రాజపుత్, అనురాధ, రజిని, కళ్యాణి, సంధ్యారాణి, సంధ్య, ప్రియాంక, శృతి, రాజేంద్రప్రసాద్, సంపత్, రాధిక, సునీత, పీఈటీ సదానందం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి పిలుపు

**ఈనెల 30న విజయవంతం చేయాలి: రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ**



**హసన్ పర్తి, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను, ముఖ్యంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు సంబంధించిన వాగ్దానాలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడిచినా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, పార్టీలు మరియు సంఘాలకు అతీతంగా అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈనెల 30న నిర్వహించే అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఉద్యమకారుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దేవన బొయిన కుమారస్వామి, పాడి రామకృష్ణారెడ్డి, వెల్ సోజు రాజయ్య, రాజన్న, గోలి విద్యాసాగర్ రెడ్డి, ఎండి రహీం పాషా, వెలిసోజు రమణాచారి, సతీష్, గోపనబోయిన రవీందర్, ఎర్ర శ్యాంసుందర్, తిరుపతి రెడ్డి, వెలిసోజు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ పురోగతిపై సమీక్ష



**వరంగల్, 26 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**


దేవాదుల జె. చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి, వర్ధన్నపేట, నల్లబెల్లి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, ముందస్తు నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రాజెక్ట్ అమలు సజావుగా కొనసాగేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, ఆర్డీఓలు సుమ, ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆచార్య లింగమూర్తికి ఘన నివాళి

**పాలక మండల సమావేశంలోమాజీ విసికి నివాళులు అర్పించారు**

**రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్ :**



హైదరాబాద్ సచివాలయంలోని తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి సమావేశపు హాల్లో నిర్వహించిన పాలక మండలి సమావేశంలో విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య లింగమూర్తి మరణాన్ని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంలోనే ఆచార్య లింగమూర్తి మృతికి సంతాపం ప్రకటిస్తూ, ఆయన స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం పాలక మండలి సభ్యులు, ఫైనాన్స్ కార్యదర్శి, రిజిస్ట్రార్ సహా హాజరైన సభ్యులందరూ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తమ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, ఆచార్య లింగమూర్తి కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి చేసిన సేవలు విశేషమని కొనియాడారు. ఆయన విద్యా రంగంలో చూపిన నాయకత్వం, పరిపాలనా నైపుణ్యం విశ్వవిద్యాలయ పురోగతికి చేసిన కృషి మరువలేనివని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ ఆదర్శప్రాయంగా నిలిచాయని సభ్యులు గుర్తుచేశారు. ఆయన సేవలు విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బందికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆచార్య లింగమూర్తి మరణం విద్యా రంగానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులందరూ పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# విద్యా "మూర్తికి" ఘన నివాళులు





**తెలంగాణ ఉద్యమ విద్యా మేధావిని కోల్పోయాము**
**ఆచార్య జయశంకర్ మెచ్చిన విలువైన విద్య మేదావి ఆచార్య లింగమూర్తి**
**విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యతనిచ్చిన ఆచార్యులు**
**విద్యా ప్రమాణాలకు విలువనిచ్చే అరుదైన మాజీ ఉపకులపతి**
**విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పరిపాలన చేశారు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర సాధనలో మేధావి వర్గంలో కీలకమైన పాత్ర పోషించిన ప్రముఖులలో కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య లింగమూర్తి ఒకరని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.తను నమ్మిన సిద్ధాంతాన్ని బలంగా విశ్వసించే ప్రాముఖ్యమైన వ్యక్తిత్వం కలిగిన ఆచార్య లింగమూర్తి అకాల మరణం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ విద్య మేధావిని కోల్పోయినట్లుగా ఉందన్నారు.గురువారం కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యారణ్య పూరి కాలనీలో మధ్యాహ్నం ఆచార్య లింగమూర్తి గృహానికి చేరుకొని కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి జేఏసీ మాజీ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాజీ జడ్పిటిసి ఆధ్వర్యంలో తన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి ఆచార్య లింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వాళ్లకు ధైర్యాన్ని నింపారు ఎలాంటి సందర్భంలోనైనా కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఆచార్య లింగమూర్తి లాంటి వ్యక్తులు సమాజానికి చాలా అరుదుగా లభిస్తారని తన జీవితాన్ని కుటుంబ పరంగానే కాకుండా సమాజ పరంగానే కాకుండా విశ్వవిద్యాలయ పరంగానే కాకుండా అన్నిటి పరంగా సాఫల్యం చేసుకున్నారని గుర్తు చేశారు.ఏ వ్యక్తి జీవితంలోనైనా అద్భుతమైన ఫలితాలు సాధించాము అని చెప్పుకోగలిగితే అలాంటి అద్భుతాలు సాధించిన వ్యక్తులలో శక్తి కలిగిన మేధావిగా ఆచార్య లింగమూర్తి ప్రథమ స్థానాల్లో ఉంటారని గుర్తు చేశారు.తన ద్వారా లబ్ధి పొందుకున్న వ్యక్తులు, మేలు చేకూర్చబడిన ఎంతోమంది తనను కలవలేకపోవచ్చు,జ్ఞాపకం చేసుకోలేకపోవచ్చు గాని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పాటు చేయబడిన ఉద్యమం మా సన్నిహిత్యాన్ని మా స్నేహాన్ని మా పోరాటాలను మా రాష్ట్ర సాధన లక్ష్యాన్ని మరింతగా బలపరిచిందని అలాంటి మంచి స్నేహితున్ని గొప్ప మానవతా వాదిని,అన్నింటికన్నా మించి మౌనాన్ని ప్రదర్శిస్తూ విద్యా మూలాలను ప్రతిబంబింప చేసిన విద్య మూర్తిని ఆచార్య లింగమూర్తిని కోల్పోవడం వ్యక్తిగతంగా తీవ్రమైన మనోవేదనకు గురయ్యానని కుటుంబ సభ్యులకు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం.నేటి తరానికి భవిష్యత్తు యువతరానికి ఆచార్య లింగమూర్తి జీవిత విధానం ఒక ఆదర్శభావంగా నిలవాలని తన పేరు మీద నిర్వహించబోయే ఏలాంటి కార్యక్రమాలకైనా తన వ్యక్తిగతమైన సహాయ సహకారాలు ఉంటాయని కుటుంబ సభ్యులతో పాటు చేరి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఆచార్యులు ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, ప్రొఫెసర్ సారంగపాణి, ప్రొఫెసర్ దినేష్ కుమార్. ప్రొఫెసర్ రవీందర్ కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రాజేష్ సతీష్ రాకేష్, కొమురయ్య బండి శ్రీను బిజెపి నాయకులు రాకేష్,నారాయణ వెంకటరెడ్డి, కళాధర్ సతీష్,తో పాటు ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలు, శానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య సేవలు**



**మార్చి 26 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

వర్ధన్నపేట మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పాల్గొన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంఘ సభ్యులు, శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరంగల్ అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇలాంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో శానిటేషన్ సిబ్బంది, మహిళా సంఘాల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరంలో వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, పీహెచ్సీ డాక్టర్ అరుణ్ చంద్ర, వార్డు కౌన్సిలర్లు బానోతు జ్యోతి, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, చిలువేరీ రమ, తిరుపల్లి వాణి, డిఎంసీ రేణుక, ఎడిఎంసీ వహీదా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించారు. ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని ప్రజలు కోరారు.

# ఆకేరువాగు ఇసుకపై ఆధారపడిన 5 వేల కుటుంబాలు...

## పాలసీలో చోటివ్వాలి !

**ఫిల్టర్ ఇసుక విక్రయాలపై జీవనోపాధి. -గ్రామపంచాయతీలకు రాయల్టీ విధానం తీసుకురావాలి : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**మార్చి 26 జైభీమ్ ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)**

ఆకేరువాగు వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రవహిస్తూ ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల మీదుగా మహబూబాబాద్ వైపు వెళ్లి గోదావరిలో కలుస్తుందని, ఈ వాగులో సహజసిద్ధంగా ఇసుక లేకపోయినా వర్షాకాలంలో వాగు పరిసరాల్లోని పొలాల్లో మేట వేసిన మట్టి, ఇసుకను ఫిల్టర్ చేసి విక్రయిస్తూ వేలాది కుటుంబాలు జీవనోపాధి సాగిస్తున్నాయని ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు తెలిపారు.ఈ ఫిల్టర్ చేసిన ఇసుకను గృహ నిర్మాణాలకు ఉపయోగించకపోయినా, టైల్స్ కింద వేయడం, బాత్రూంల నిర్మాణం వంటి చిన్నపాటి పనులకు వినియోగిస్తారని పేర్కొన్నారు. ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లో సుమారు 5 వేల కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని చెప్పారు.ఒక ట్రాక్టర్ ఫిల్టర్ ఇసుక అమ్మితే సుమారు వెయ్యి రూపాయల వరకు ఆదాయం వస్తుందని, ముఖ్యంగా దళితులు, ఎస్టీలు, బీసీలు ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్లు కొనుగోలు చేసి ఈ పనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఇసుక పాలసీలో ఈ అంశం చేర్చబడకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక పాలసీ దొంగతనాలను అరికట్టడంలో సమర్థవంతంగా ఉన్నప్పటికీ, ఫిల్టర్ ఇసుకపై ఆధారపడిన కుటుంబాల సమస్యను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామపంచాయతీ రాయల్టీ విధానం అమలు చేస్తే గ్రామాలకు ఆదాయం వస్తుందని, ప్రజలు తమ స్వంత భూముల్లోనే మట్టి, ఇసుకను ఫిల్టర్ చేసి విక్రయించుకునే అవకాశం కలుగుతుందని సూచించారు. ప్రస్తుతం జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై ప్రత్యేక పాలసీ తీసుకువచ్చి అనుమతులు కల్పిస్తే సుమారు 5 వేల కుటుంబాలకు మళ్లీ ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాశిబుగ్గలో ఉచిత వైద్య శిబిరం

**నిపుణుల సేవలతో 131 మందికి చికిత్సలు.**
**ప్రజలు వినియోగించుకోవాలని పిలుపు.**

**మార్చి 26 జైభీమ్ ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)**

కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేందర్ శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్ వడ్డీ రాజు కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ కొమురయ్య మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పిల్లలు, స్త్రీలు, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి, దంత సంబంధిత సమస్యలకు నిపుణుల ద్వారా పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో మొత్తం 131 మందికి వైద్య సేవలు అందించగా, 26 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు.డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, ఇమ్యూనైజేషన్ తదితర ఆరోగ్య సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రమ్య, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రశాంతి, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ ఐశ్వర్య, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ సాయి నందిని, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ స్వాతి, ఆర్థోపెడిక్ వైద్యురాలు డాక్టర్ సింధు మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

**పోలీస్ శాఖ పెండింగ్ సమస్యలపై 40% అన్యాయం వెంటనే పరిష్కారం చేయాలి**
**శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే నాయిని**

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్:**

రాష్ట్ర శాసనసభలో వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కీలక ప్రజా సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు అధిక శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా సాధించిన కోచ్ ఫ్యాక్టరీ ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో సుమారు 20 కోట్ల నిధులు కేటాయించి భూ సేకరణ చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంలో సోనియా గాంధీ మరియు మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై అన్ని పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపాలని ఆయన కోరారు.

**పోలీస్ శాఖ సమస్యలపై కూడా స్పందించిన ఎమ్మెల్యే నాయిని..**

మల్టీ జోన్ ప్రమోషన్లు, ఏఆర్ నుంచి సివిల్ విభాగానికి కన్వర్షన్ వంటి అంశాలు చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. 40 శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడం వల్ల పోలీస్ సిబ్బందికి తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి దాదాపు 20 సంవత్సరాలు వెనుకబడిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఈ సమస్యలను పరిష్కరించాలని సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.



# సర్కారీ బడుల్లో ఇక చేపల కూర..

**రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక తీపి కబురు అందించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండగా, ఇకపై ఆ మెనూలో చేపల కూరను కూడా చేర్చనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడించారు. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన చేశారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను అందిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించాం" అని ఆయన వివరించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేపలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. "ఈ చేపకు మధ్యలో ఒక్కటే వెన్నుముల్లు ఉంటుంది. కాబట్టి పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చు. వీటిని ప్రత్యేకంగా పెంచి విద్యార్థులకు అందిస్తాం" అని శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తుచేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో పాటు, గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినికి బెల్‌లో ప్రొబేషనరీ ఇంజనీర్‌గా ఉద్యోగం





**రెండుసార్లు జాతీయ స్థాయి గేట్ 2025, 26 సంవత్సరాల్లో ఉత్తీర్ణత సాధించారు**

**అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు మరియు అధ్యాపకులు**

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా, ధోలమిట్ట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కొడం రేణుక ప్రతిభతో మరోసారి సత్తా చాటింది. కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో 2021-25 విద్యా సంవత్సరానికి బి.టెక్ పూర్తి చేసిన ఆమె, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ప్రొబేషనరీ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించింది. తండ్రి వ్యవసాయ కూలీ. అవసరమైనప్పుడు హమాలీ పనులు చేస్తుంటారు. తల్లి కుట్టు యంత్రంతో కుటుంబాన్ని పోషిస్తుంటారు. సాధారణ కుటుంబంలో జన్మించిన రేణుక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ చదువులో ప్రతిభ కనబరిచింది. కుటుంబ పరిస్థితులను గమనించి ఏదైనా మంచి ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కష్టపడి చదివింది. మొదటి ప్రయత్నంలో బెల్ సంస్థ నిర్వహించిన పరీక్షల్లో ఇంటర్వ్యూ వరకు వెళ్లినప్పటికీ ఉద్యోగం సాధించలేకపోయింది. అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా రెండో ప్రయత్నంలో అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసి ప్రొబేషనరీ ఇంజనీర్‌గా ఎంపికైంది. ఈ ఉద్యోగంతో నెలకు సుమారు రూ.40 వేల నుండి రూ.1 లక్ష వరకు వేతనం పొందనుంది. అంతే కాకుండా జాతీయ స్థాయి పరీక్షలైన గేట్-2025 మరియు గేట్-2026లో కూడా అర్హత సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు, అకడమిక్ కోఆర్డినేటర్లు వేణుగోపాల్ రెడ్డి, అర్చన మరియు అధ్యాపకులు స్వప్న , వాణిశ్రీ, వైష్ణవి మరియు దీప్తిలు రేణుకను అభినందించారు. తన విజయానికి కారణాలు వివరిస్తూ "కళాశాలలో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకోవడం, తరగతులకు నిరంతరం హాజరు కావడం, నా వైఫల్యాల్లో కూడా నాకు సపోర్ట్ ఇస్తూ, మోటివేషన్ ఇచ్చిన అధ్యాపకులు, మెంటార్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడం, క్రమశిక్షణతో చదవడం, అలాగే ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం సాధించి నా తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలనే సంకల్పమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. " అని రేణుక తెలిపింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం

**హనుమకొండ అంబేద్కర్ రాజు**

**పెద్దమ్మ గడ్డ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ జిల్లా పెద్దమ్మ గడ్డలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలు అందిస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమకొండ అంబేద్కర్ రాజు అన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన సూచించారు. పెద్దమ్మగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో డా. అప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్త్రీరోగ నిపుణులు, జనరల్ ఫిజీషియన్‌లు, ఎముకల వైద్య నిపుణులు, బాల వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు వంటి విభాగాలకు చెందిన వైద్యులు సేవలు అందించడం వల్ల ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేసినట్లయితే, వారికి తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ శిబిరంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, స్థానిక నాయకులు హెచ్. రాజు పాల్గొన్నారు. ఎంజీఎం, సీకేఎం, జీఎంహెచ్





ఆసుపత్రులకు చెందిన వైద్యులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ విజేత, డాక్టర్ క్రాంతి, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ జటాధర్, డాక్టర్ ఆఫ్రిన్ ప్రజలకు వైద్య సేవలు అందించారు. అలాగే వివిధ ఆరోగ్య కార్యక్రమాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 144 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఇద్దరికి పాప్ స్మియర్ పరీక్షలు, ముగ్గురికి సికిల్ సెల్ పరీక్షలు, 18 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. అదనంగా 16 మందిని మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం మరియు జీఎంహెచ్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు హనుమకొండ అశోక్, హనుమకొండ డ్యానీ , తీగల సుదన్ , ఎర్రోళ్ల కుమార్, చింటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హరిప్రసాద్, ఏఎన్ఎంలు, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాకు మంత్రి పదవి ఇచ్చింది, 5 సీబీఐ కేసులు కూడా పెట్టింది: సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాసనసభలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతానని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశానని, ఆ పార్టీ తనకు మంత్రి పదవి ఇచ్చిందని, అలాగే 5 సీబీఐ కేసులు కూడా పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీతక్క... కేసీఆర్ కుటుంబాన్ని, తనను పదేపదే తిడుతున్నారని ఆరోపించారు. అలా చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషపడతారేమో... అందుకే తమను లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఉందని విమర్శించారు. సీతక్క కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి పెరిగినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తన మీద రేవంత్ రెడ్డి కామెంట్ చేసేవరకు తాను ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆ పార్టీకి మేం సేవలు చేయలేదా అని ప్రశ్నించారు. పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతామని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని దెబ్బతీయడానికి తనపై ఐదు సీబీఐ కేసులు పెట్టారని ఆరోపించారు. ఆ రోజు తాను ఒక్కమాట మాట్లాడలేదని అన్నారు. తనకు టిక్కెట్ ఇవ్వని సమయంలోనూ మాట్లాడలేదని తెలిపారు. వ్యక్తిగతంగా తమను లక్ష్యంగా చేసుకోవడానికి వారికి చాలా వేదికలు ఉన్నాయని, కానీ శాసనసభలో ప్రజాసమస్యలపై మాట్లాడుదామని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి తన గురించి మాట్లాడారని, అందుకే తాను కాంగ్రెస్ గురించి మాట్లాడవలసి వస్తోందని అన్నారు.

# దావోస్ పర్యటన ద్వారా రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి: మంత్రి శ్రీధర్ బాబు


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

దావోస్ పర్యటన ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రభుత్వం పెట్టుబడిదారులతో 44 ఎంవోయూలను కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు, విమర్శలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తుంటే విపక్షాలు ఓర్వలేక విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేసే ఆరోపణలు రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దావోస్ పర్యటనలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఒప్పందాల ద్వారా బహుళ ప్రయోజనాలు, పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని అన్నారు.




# పెళ్లై నెల రోజులు..

**రష్మిక ఎమోషనల్ పోస్ట్**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

డైనమిక్ హీరో విజయ్ దేవరకొండతో తన వివాహ బంధానికి నెల రోజులు పూర్తయిన సందర్భంగా స్టార్ హీరోయిన్ రష్మిక మందన భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. గురువారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తమ పెళ్లికి సంబంధించిన అద్భుతమైన ఫోటోలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఓ సుదీర్ఘమైన నోట్ రాశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. "అప్పుడే పెళ్లై నెల రోజులు గడిచిపోయిందంటే నమ్మలేకపోతున్నాను. పెళ్లి అనేది ఎప్పుడో జరిగే దూరపు ఆలోచనలా అనిపించేది. కానీ ఇప్పుడు మేం పెళ్లి చేసుకుని నెల రోజులైంది. ఇది నమ్మశక్యంగా లేదు. ఇది శాశ్వతమైన ప్రేమ" అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ మొత్తం ప్రయాణంలో తనకు కవచంలా నిలిచిన స్నేహితులను ఆమె ఎంతగానో కొనియాడారు. తన పెళ్లిని ఒక అద్భుతంగా మార్చిన వారికి రష్మిక ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తన స్నేహితురాలు ప్రియా మాగంటి గురించి ప్రస్తావిస్తూ.. "ఎన్నో ఏళ్లుగా నువ్వు నాకు ఒక బలమైన స్తంభంలా నిలిచావు. ఈ పెళ్లి ఇంత గొప్పగా జరిగిందంటే దానికి కారణం నువ్వే. నీకు కృతజ్ఞతలు అనే పదం కూడా సరిపోదు. నాకు ఏమీ తోచనప్పుడు నీకే ఫోన్ చేస్తాను. నువ్వు ఎప్పుడూ నాకు అందుబాటులో ఉంటావు" అని ఎమోషనల్ అయ్యారు. అలాగే, తమ వినూత్న ఆలోచనలకు రూపమిచ్చి, పెళ్లిని అద్భుతంగా తీర్చిదిద్దిన వెడ్డింగ్ ప్లానర్ అర్పితను, ఆమె బృందాన్ని ఎంతగానో ప్రశంసించారు. తమ ఆలోచనలకు అనుగుణంగా ఆభరణాలు రూపొందించిన వారికి కూడా ధన్యవాదాలు చెప్పారు. తన జీవితంలో ఉన్న మహిళా స్నేహితుల గురించి చెబుతూ.. "మీరంతా నన్ను ఎప్పుడూ వాస్తవంలో, ప్రశాంతంగా ఉంచుతారు. ఇదే నా చిన్న ప్రపంచం" అని పేర్కొన్నారు. పెళ్లి రోజుల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పూర్తి ఆనందంగా గడపమని సలహా ఇచ్చిన తన ఆప్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వారి వల్లే తమ పెళ్లి వేడుకలను పూర్తిగా ఆస్వాదించగలిగామని వివరించారు. ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ ఫోటోలకు, పోస్ట్‌కు అభిమానులు, నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట, ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే.

# కంపెనీలేమో ఇక్కడ.. సీఎస్ఆర్ నిధులు అక్కడా?

**కంపెనీల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఇప్పటివరకు వచ్చిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధులు ఆశించినస్థాయిలో లేవని, తెలంగాణలో కంపెనీలను ఏర్పాటు చేసి, సీఎస్ఆర్ నిధులను వేరేచోట ఖర్చు పెడితే ఎలా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి మరిన్ని నిధులు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలోని కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు ఇచ్చే నిధులు వినియోగమయ్యేలా చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అధికారులతో సమావేశమయ్యారు. సీఎస్ఆర్ నిధుల సమీకరణతో పాటు, వాటిని సమర్థంగా వినియోగించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టే కార్పొరేట్ సంస్థలను ప్రభుత్వం తరఫున అభినందించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో సీఎస్ఆర్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని కార్పొరేట్ కంపెనీలు సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న కార్యక్రమాల వివరాలు, సీఎస్ఆర్ ద్వారా చేపట్టేందుకు వీలున్న కార్యక్రమాల వివరాలను సమన్వయం చేసే బాధ్యత ఈ సెల్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, కార్పొరేట్ సంస్థలకు అనుసంధానంగా ఉండేలా సీఎస్ఆర్ పోర్టల్‌ను సిద్ధం చేయాలని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో సీఎస్ఆర్ నిధుల సమీకరణకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అన్నారు.

# తెలంగాణ ఆర్ఆర్ఆర్

**దక్షిణ భాగానికి కేంద్రం ఓకే.. మంత్రి గడ్కరీ లేఖ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీ ప్రక్రియను ప్రారంభించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నిన్న లేఖ రాశారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని, డీపీఆర్ రూపకల్పన కోసం ఇప్పటికే ఒక ప్రత్యేక కన్సల్టెన్సీని కూడా నియమించినట్లు గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా ఇది తెలంగాణ ప్రజలకు శుభవార్త అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చే 'గేమ్ ఛేంజర్' అవుతుందని అన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర మంత్రి గడ్కరీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# డ్రంకెన్ డ్రైవ్‌లో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు

## మద్యం మత్తులో నడిరోడ్డుపై హల్‌చల్!

సంగారెడ్డి జిల్లాలో డ్రంకెన్ డ్రైవ్ ఘటన కలకలం సృష్టించింది. టాలీవుడ్ హీరో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్య మద్యం మత్తులో కారు నడుపుతూ ఓ ప్రమాదానికి కారణమయ్యారు. అనంతరం స్థానికులతో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన మల్లేపల్లి గ్రామ పరిసరాల్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. లావణ్య మద్యం సేవించి కారు నడుపుతూ వెళ్తుండగా మల్లేపల్లి వద్ద ఓ బైక్‌ను ఢీకొట్టారు. ప్రమాదం జరిగినప్పటికీ ఆమె కారు ఆపకుండా అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోవడానికి ప్రయత్నించారు. అయితే, ప్రమాదాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించి, ఆమె కారును వెంబడించి అడ్డుకున్నారు. ఈ క్రమంలో లావణ్యకు, గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆమెతో పాటు కారులో మరో వ్యక్తి కూడా ఉన్నట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని లావణ్యకు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, ఆమె పరిమితికి మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని, కారును సీజ్ చేశారు. అనంతరం కొండాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటనతో లావణ్య పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. గతంలో హీరో రాజ్ తరుణ్‌తో ఉన్న సంబంధం, ఆ తర్వాత అతనిపై చేసిన ఆరోపణలతో ఆమె వార్తల్లో నిలిచారు. వ్యక్తిగత వివాదాలతో తరచూ మీడియా దృష్టిని ఆకర్షించే లావణ్య, ఇప్పుడు డ్రంకెన్ డ్రైవ్ కేసులో చిక్కుకోవడం గమనార్హం.

# ప్రకాశ్ రాజ్ 'గాడిద బైక్' పోస్ట్ వైరల్..

### కామెంట్లతో హోరెత్తిస్తున్న నెటిజన్లు



ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు తరచూ చర్చనీయాంశంగా మారుతుంటాయి. తాజాగా ఆయన 'శ' వేదికగా షేర్ చేసిన ఒక ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. ఒక గాడిదకు మోటార్‌సైకిల్ సీటు, హ్యాండిల్‌బార్లు, హెడ్‌లైట్, ఇండికేటర్లు అమర్చి ఉన్న వింత ఫోటోను మార్చి 25న పోస్ట్ చేసిన ఆయన, దానికి కేవలం "శీబతీ ఎశీఎఎవత్ం చయిబర్ఖుంఎఅఅస్త్ర" (మీ కామెంట్లు.. జస్ట్ అడుగుతున్నా) అని క్యాప్షన్ జోడించారు. ఎలాంటి ప్రత్యక్ష వ్యాఖ్య లేకుండా, కేవలం ప్రజల స్పందన కోరుతూ ఆయన పెట్టిన ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది. పోస్ట్ చేసిన 24 గంటల్లోనే దీనికి 3.54 లక్షలకు పైగా వ్యూస్, 8,480 లైకులు, 1,478 రీపోస్టులు, 3,500కు పైగా కామెంట్లు వచ్చాయి. గ్రామీణ వాతావరణంలో ఉన్న ఈ 'గాడిద–బైక్' హైబ్రిడ్ ఫోటోపై నెటిజన్లు తమ సృజనాత్మకతకు పదును పెట్టారు. ఈ పోస్ట్ కింద కామెంట్ల సెక్షన్ ఫన్నీ మీమ్స్, ఎడిట్ చేసిన ఫోటోలు, రాజకీయ వ్యంగ్యాస్త్రాలతో నిండిపోయింది. నిత్యం సామాజిక, రాజకీయ అంశాలపై తన గళం వినిపించే ప్రకాశ్ రాజ్‌ను టార్గెట్ చేస్తూ చాలామంది కామెంట్లు చేశారు. అత్యధికంగా 1,880 లైకులు పొందిన ఒక కామెంట్‌లో, "అబ్ నికల్ లో దోనో పాకిస్థాన్" (ఇప్పుడు మీరిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లిపోండి) అంటూ ఎడిట్ చేసిన ఫోటోను షేర్ చేశారు. మరికొందరు ప్రకాశ్ రాజ్‌ను నేరుగా ఉద్దేశించి "మీరు పాకిస్థాన్‌కు ఎప్పుడు వెళ్లారు?" అని ప్రశ్నించారు. ఇంకొక యూజర్, "మీలాంటి దేశ వ్యతిరేకి, హిందూ ద్వేషికి ఈ వాహనమే సరిగ్గా సరిపోతుంది" అంటూ ఒక వీడియో పోస్ట్ చేశారు. సాధారణంగా ప్రకాశ్ రాజ్ వివాదాస్పద అంశాలపై చయిబర్ఖుంఎఅఅస్త్ర అనే హ్యాష్‌ట్యాగ్‌తో ప్రజల అభిప్రాయాలను కోరుతుంటారు. ఈ పోస్ట్ కూడా అదే కోవలోకి వస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో శలోనే కాకుండా ఇన్‌స్టాగ్రామ్ వంటి ఇతర వేదికలపైనా విస్తృతంగా సర్క్యులేట్ అవుతూ, ఆన్‌లైన్‌లో పెద్ద చర్చకు దారితీసింది.



# విడాకులు తీసుకోబోతున్నట్టు వస్తున్న వార్తలపై ప్రియాంక చోప్రా స్పందన!

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, తన వైవాహిక జీవితంపై సాగుతున్న నెగటివ్ ప్రచారానికి ముగింపు పలికారు. నిక్ జోనాస్‌తో ఆమె విడిపోతున్నారంటూ వస్తున్న వార్తలను ఆమె కొట్టిపడేశారు. ఈ వార్తలు కేవలం కల్పితమని... దేశం, మతం, వయసు వంటి అంశాలను సాకుగా చూపి కొందరు విషప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కేవలం ఆరు నెలల పరిచయంతోనే పెళ్లి చేసుకున్నప్పటికీ, తమ మధ్య ఉన్న గౌరవం, నిక్ చూపే నిజాయతీ ఈ ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ఎంతో మధురంగా మార్చాయని ప్రియాంక తెలిపారు. బయటి వ్యక్తుల అభిప్రాయాలు తమ బంధాన్ని ప్రభావితం చేయవని తేల్చి చెప్పారు. తన కుమార్తె మాల్తీ మేరీ ప్రైవసీ విషయంలో తాను చాలా కఠినంగా ఉంటానని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఫొటోలు తీయడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటివి తనకు నచ్చవని, అందుకే తన బిడ్డ భద్రత కోసం ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. 30 ఏళ్ల వయసులో బాలీవుడ్‌లో టాప్ పొజిషన్‌లో ఉండి కూడా, అన్నీ వదిలేసి హాలీవుడ్‌లో సున్నా నుంచి మొదలుపెట్టడం ఒక పెద్ద సాహసమని ఆమె గుర్తు చేసుకున్నారు. మొదట్లో చిన్న పాత్రలే వచ్చినప్పటికీ, పట్టుదలతో ముందుకు సాగానని... ఇప్పుడు తనకు నచ్చిన ప్రాజెక్టులను ఎంచుకునే స్థాయికి చేరుకున్నానని గర్వంగా చెప్పారు.